కలప పట్టివేత

జన్నారం, ఫిబ్రవరి 22 : అక్రమంగా కలపను తరలిస్తున్న కారు జన్నారం డివిజన్‌లో కమాన్‌పెల్లి గ్రామం వద్ద పట్టుకున్నట్లు ఇందన్‌పెల్లి రేంజ్ అఫీసర్ హఫీసొద్దీన్ తెలిపారు. బుధవారం సాయంత్రం కామన్‌పెల్లి వద్ద తనిఖీలు నిర్వహించగా ఏంపీ10బీఏ 4242 నంబర్ గల కారులో 6 టేకు దుంగలు లభించాయని వాటి విలువ రూ.37 వేలు ఉంటుందని తెలిపారు. అందులో ఉన్న ఆర్ పవన్‌కుమార్ (దేవునిగూడ), ఓ నర్సింహచారి(రేవోజీపేట) అక్రమంగా కలపను తరలిస్తూ పట్టుబడ్డారని వారిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రేంజర్ హఫీసొద్దీన్ తెలిపారు.

సబ్ స్టేషన్ ఆపరేటర్ ఆత్మహత్య

హాజీపూర్, ఫిబ్రవరి 22 : ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు హాజీపూర్ ఎస్ఐ సురేశ్ వర్మ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..వేంపల్లి 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులను నిర్వహిస్తున్న విజ్జగిరి సమ్మయ్య (51) జిల్లా కేంద్రంలోని తోళ్లవాగు సమీపంలోని మహాలక్ష్మి రెసిడెన్సీలో నివాసముంటున్నాడు. ఇటీవల ఇల్లు కొన్నందుకైన అప్పు, ఇతర ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది ఈ నెల 20 న గడ్డి మందు తాగాడు. మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారన్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య సునీత, కూతురు, కుమారుడున్నారు. మృతుడి కుమారుడు రోహిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

తాండూర్, ఫిబ్రవరి 22 : తోటి మిత్రుడు మృతి చెందగా స్నేహితులంతా కలిసి అతడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. పంబాల రమేశ్ (తంగళ్లపల్లి) అనారోగ్యంతో 10 రోజుల క్రితం మరణించాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి రమేశ్ భార్యకు బుధవారం రాత్రి రూ. 38వేల ఆర్థిక సాయాన్ని మిత్రులు(1994-95బ్యాచ్) అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుకుట్ల బక్కయ్య, సింగారావు రఘు, కేశెట్టి విజయ్, కటుకం తిరుపతి, అన్నం శ్రీనివాస్, ఎం తిరుపతి, ఎల్క రాజేశ్, తదితరులున్నారు.

ఓటు హక్కుపై అవగాహన

బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం కీలకమైనదని, ప్రతి ఒక్కరు ఈ విషయంపై ఆలోచించాలని ఆర్డీవో కార్యాలయ డీఏవో బీ సుధాకర్, తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కుకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టీ.ఎస్. ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

25న తెరవే మహాసభలు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 22: ఈ నెల 25న హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరగనున్న తెలంగాణ రచయితల వేదిక 8వ రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని కవులు, రచయితలు, సాహి త్య అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెరవే ప్రతినిధులు పిలుపునిచ్చారు. జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం మహాసభల కరపత్రాలు, పోస్టర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన పోటు జ్యోతి, భర్త: రవీందర్ రెడ్డి, వయస్సు: 53 సం॥లు, వృత్తి: గృహిణి నివాసం. 12-773, రెడ్డికాలని, మంచిర్యాల, మం॥ మంచిర్యాల, జిల్లా: మంచిర్యాల, ఆదేశానుసారంతో తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ ఇంటి నివాస స్థలమునకు సంబంధించి ఒరిజినల్ లింకు దస్తావేజు అయిన విక్రయ దస్తావేజు నం॥ 2205/L/1986, తేది. 04-07-1986, సబ్ రిజిస్ట్రార్ మంచిర్యాల, జీరాక్స్ నిమిత్తం తీసుకెళ్లగా మంచిర్యాల మార్కెట్ ఏరియాలో ఇట్టి ఒరిజినల్ లింకు దస్తావేజు పోయినది, నా క్లయింట్ ఇట్టి దస్తావేజు దొరకడానికి అన్ని ప్రయత్నాలు చేసినా దొరకకుండా పోయినది. నా క్లయింట్ ఇట్టి స్థలముపై బ్యాంక్ లోన్ SBI బ్యాంక్, హైటెక్ సిటీ బ్రాంచ్ మంచిర్యాల గారి వద్ద హౌసింగ్ లోన్ నిమిత్తం సంప్రదించియున్నాడు. కావున ఇట్టి దస్తావేజు ఎవరికైనా దొరికిన, ఏదైనా అక్షేపణలు ఉన్నా, ఏవైనా క్లేమ్లు, చార్జీలు ఉన్న యెడల ఈ దిగువ అడ్రస్కు ప్రకటన తేదీ నుండి 7 రోజులలో అభ్యంతరాలను వ్రాతపూర్వకంగా తెలియపరచగలరు.

ఆస్తి వివరాలు:
సర్వే నం॥195, రెడ్డికాలని లొకాలిటీ, మంచిర్యాల గ్రామం, మంచిర్యాల మున్సిపాలిటీ, మంచిర్యాల మండలం, మంచిర్యాల జిల్లా. స్థల విస్తీర్ణం: 340 చ॥గ॥ల, హద్దులు: తూర్పు: విక్రయదారుని భూమి (నెల్లి మల్లేశ్వర్ రావ్), పడమర: కె. అనిత దేవీ గారి భూమి, ఉత్తరం: విక్రయదారుని భూమి (నెల్లి మల్లేశ్వర్ రావ్), దక్షిణం: 20 ఫీట్ల రోడ్డు.

21-02-2024 మంచిర్యాల

Sd/- **VODNALA SATYANARAYANA PUDARI SRIKAR,** Advocates
H.No.4-23, Opp:Laxmi Theatre, Mancherial
Cell No. 9849652083

లక్షెట్టిపేట : ఇటిక్యాల జాతరకు తరలివచ్చిన భక్తులు

నెన్నెల : సమ్మక్కను గద్దెకు తీసుకుపోతున్న పూజారులు

చెన్నూర్ రూరల్ : సుబ్బరాంపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

వనం నుంచి జనంలోకి..

• కొలువుదీరిన సమక్క తల్లి • గద్దెల వద్ద ప్రత్యేక పూజలు • మొక్కులు చెల్లించిన భక్తులు

హాజీపూర్, ఫిబ్రవరి 22 : మండలంలోని బుగ్గట్టు వద్ద ఏర్పాటు చేసిన ఆదివాసీల ఆరాధ్య దైవం సమ్మక్క-సారలమ్మ జాతరలో భాగంగా గురువారం సాయంత్రం సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చారు. నమ్మిన భక్తుల కొంగు బంగారమై భక్తులకు దర్శనమిచ్చేందుకు అడవి కోయ పూజారి లక్ష్మణ్ జనంలోనికి సాంప్రదాయ బద్ధంగా తీసుకవచ్చారు. భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట పీఏసీఎస్ చైర్మ న్ శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు ఉన్నారు.

కోటపల్లి మండలంలో

కోటపల్లి, ఫిబ్రవరి 22 : కోటపల్లి మండలంలోని నక్కలపల్లి, మల్లంపేట, రాపనపల్లి గ్రామాల్లో సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు బంగారం(బెల్లం), జంతు బలులను సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. మల్లంపేట గ్రామంలోని సమ్మక్క-సారలమ్మ జాతరకు ఎంపీడీవో ఆకుల భూమ య్య హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య పాల్గొన్నారు.

నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 22: సీసీసీ ముక్కిడి పోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మక్క గద్దెల వద్ద పూజా కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. సీసీసీ నస్పూర్ ప్రాంత కార్మికులు, కార్మికేతరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, తదితరులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోయ మల్లయ్య, బొద్దున సంధ్యారాణి, నాయకులు బండారి సుధాకర్, గెల్లు మల్లేశ్, ఆడెపు శ్యామల, ఓరం యశోద, సంపత్ రెడ్డి, గఫార్, పూజారి సాతూరి రమేశ్, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : వందలాది భక్తుల మధ్య గద్దె వద్దకు వస్తున్న సమ్మక్క తల్లి

వేమనపల్లి : సమ్మక్కను గద్దెపైకి తీసువస్తున్న పూజారి రజిత

చెన్నూర్ మండలంలో.

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 22 : చెన్నూర్ మండలంలోని సబ్బరాంపల్లిలో కొలువుదీరిన సమ్మక్క గద్దె వద్ద కోయపూజారులు, భక్తులు బోనాలతో ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులకు నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు వసతులు కల్పించారు. సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పో లీసు బందోబస్తు నిర్వహించారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 22: పట్టణ మున్సిపాలిటీలోని ఇటిక్యాల గోదావరి తీరాన కొలువు దీరిన సమ్మక్క గద్దె వద్ద కోయ పూజారులు రవీందర్‌స్వామి, మోహిత్ స్వామి, సౌజన్య ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్ఐ చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కానుగంటి మల్లయ్య, నిమ్మ రత్నాకర్, బుద్ధె రామన్న, మొల్దారం రవి, గడికొప్పుల కిష్టయ్య, వేముల రాజగురువయ్య, కట్ల చంద్రయ్య, పెట్టెం శ్రీనివాస్, ఎనగందుల లక్ష్మణ్, దుంపటి కుమారస్వామి జాతరకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

నెన్నెల మండలంలో..

నెన్నెల,ఫిబ్రవరి22: మండలంలోని నెన్నెల, గంగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమ్మక్క-సారలమ్మల గద్దెల వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. నిలువెత్తు బంగారంతో శివసత్తుల పూనకాలతో వనదేవతలను భక్తులు దర్శించుకున్నారు.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 22: మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే1ఏ గని సమీపంలోని పాలవాగు ఒడ్డున సమ్మక్క తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీఎం మనోహర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల విన్నపం మేరకు 1987 సంవత్సరంలో(మూడున్నర దశాబ్దాల క్రితం) ఆర్కే1ఏ సమీపంలోని పాలవాగు ఒడ్డున సింగరేణి సంస్థ ఉద్యోగుల కోరిక మేరకు సమ్మక్క-సారలమ్మ జాతరను ప్రారంభించినట్లు తెలిపారు. డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్మెంట్ కే.కరుణ్, జీఎం ఎన్విరాన్మెంట్ జేవీఎల్ గణపతి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం ఏ రాజేశ్వర్‌రెడ్డి, ఎన్విరాన్మెంట్ ప్రభాకర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కే ఓసీ ప్రాజెక్టు అధికారి గోవిందరావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, ఆంజనేయులు, ఆర్కే1ఏ గని మేనేజర్ జయంత్ కుమార్, పిట్ కార్యదర్శులు సురమల్ల వినయ్‌కుమార్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో..

వేమనపల్లి, ఫిబ్రవరి 22 : మంగెనపల్లి గ్రామ శివారులో వేమనపల్లి సమీపంలోని కంకవనం నుంచి సమ్మక్కను పూజారి రజిత గద్దెపైకి తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. జాతర సందర్భంగా విద్యుత్ లైట్లను , టెంట్లు, నీటి సౌకర్యం తన సొంత ఖర్చుతో పూజారి రజిత ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

రామకృష్ణాపూర్ : పూజలు చేస్తున్న డైరెక్టర్ కరుణ్, జీఎం మనోహర్

కోటపల్లి : మల్లంపేట గ్రామంలో..

హాజీపూర్ : సమ్మక్కను తీసుకువస్తున్న కోయ పూజారి

సీసీసీ నస్పూర్ : పూజలు చేస్తున్న శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కలెక్టర్‌కు విన్నవిస్తున్న ప్రమీలాగౌడ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 : మండలంలోని ఆకెనపల్లి గ్రామ శివారు ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను అరికట్టాలని సోమగూడెం (బీ) మాజీ సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలా గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బదావత్‌సంతోష్‌కు ఎంపీటీసీ చుంచు మల్లమ్మతో కలిసి ఫిర్యాదు చేశారు. వ్యవసాయానికి మాత్రమే వినియోగించాల్సిన అసైండ్ భూమిని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ జడ్పీటీసీ కారుకూరి రాంచందర్, తన అనుచరులు ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని, ఆ భూమిని నిరుపేదలకు ఇవ్వాలని కోరారు.

'మా భూమిలో జీపీ భవనం వద్దు '

కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలుపుతున్న రైతు సంతోష్

నెన్నెల, ఫిబ్రవరి 22 : మండలంలోని నార్వాయిపేట గ్రామ పంచాయితీ భవనం తన పట్టా భూమిలో అక్రమంగా నిర్మించారని రైతు దుగుట సంతోష్ గురువారం తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్మాణంలో ఉన్న జీపీ భవనం ఎదుట ఆందోళన చేశారు. సర్వే నం. 257లో ఉన్న 3.26 ఎకరాలను అదే భూమిలో కాంట్రాక్టర్ తమను బెదిరించి నిర్మిస్తున్నాడని పలు సార్లు పనులను అడ్డుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జీపీ భవనం నిర్మాణం ఆపాలని కోరారు. దీనిపై నెన్నెల పోలీస్ స్టేషన్, బెల్లంపల్లి ఆర్డీవోకు సైతం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ విషయంపై పంచాయతీ రాజ్ శాఖ మండల ఏఈ కామేశ్వర్‌రెడ్డిని అడగగా నార్వాయిపేట జీపీ భవన నిర్మాణం తమ పరిధిలోకి రాదని ఐటీడీఏ చూసుకుంటుందని తెలిపారు.

అక్రమంగా మట్టి తరలింపు

మట్టి లారీలను అడ్డుకున్న ప్రజాప్రతినిధులు

జైపూర్, ఫిబ్రవరి 22: మండలంలోని రామారావుపేట గ్రామ శివారు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని రైస్‌మిల్ నిర్మాణానికి తరలిస్తున్న లారీలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజ్, నాయకులు సుంకరి శ్రీనివాస్, షరిఫొద్దీన్ గురువారం అడ్డుకున్నారు. మట్టి తరలిస్తున్న వారిపై మైనింగ్ ఏడీ మంచిర్యాల వారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చి మట్టి లోడుతో ఉన్న లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. మట్టి తరలిస్తున్న ప్రదేశంలో మరిన్ని లారీలు ఉన్నప్పటికీ ఒక్క లారీని మాత్రమే తరలించడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐఆర్‌సీఎస్ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు

నామినేషన్లు స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 22 : జిల్లాలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) జిల్లా బ్రాంచి ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. కలెక్టరేట్‌లోని జిల్లా సహకారి అధికారి కార్యాలయంలో పోటీలో నిలిచే అభ్యర్థుల నుంచి నామినేషన్లను ఎన్నికల అధికారి, జిల్లా సహకార అధికారి నర్సయ్య స్వీకరించారు. మొత్తం 33 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. నేడు నామినేషన్ల పరిశీలన, 24న ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ఉంటుందని తెలిపారు. మార్చి 3న పట్టణంలోని సున్నంబట్టి లయన్స్ క్లబ్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. మార్చి 4న డీసీవో కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ ఎన్నిక కూడా నిర్వహించనున్నారు.

గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ విడుదల చేస్తున్న తహసీల్దార్, నాయకులు

కోటపల్లి, ఫిబ్రవరి 22 : ఈ నెల 23 నుంచి 25వరకు మంచిర్యాల సమీపంలోని బొక్కలగుట్ట గాంధారి ఖిల్లాపై జరగనున్న మైసమ్మ జాతర పోస్టర్లను తహసీల్దార్ మహేంద్రనాథ్, ఎంపీటీసీ జేక శేఖర్ విడుదల చేశారు. ఆదివాసీల ఆరాధ్య దైవం మైసమ్మ జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంపీటీసీ శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాంతయ్య, మేకల మహేందర్, బిస్కుల లక్ష్మణ్, సరన్న తదితరులు పాల్గొన్నారు.

నరనారాయణస్వామి జాతరకు ఏర్పాట్లు

జన్నారం, ఫిబ్రవరి 22 : మండలంలోని కలమడుగులో శ్రీనరనారాయణస్వామి వార్షికోత్సవం సందర్భంగా జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ అధ్యక్షుడు యాదగిరి స్వదేశీరావు ఆధ్వర్యంలో ఆలయంలో ఏర్పాట్లు చేశారు. మార్చి 23న కుంకుమపూజలు, 24న గీత హవ నం, అన్నప్రసాద వితరణ, 25న రథోత్సవం, 26న అగ్గి మల్లన్న ఆలయంలో అగ్నిగుండాలు, బోనాలు నిర్వహిస్తామన్నారు.

క్యాలెండర్ విడుదల

నస్పూర్, ఫిబ్రవరి 22 : తెలంగాణ ట్రెజరీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లను గురువారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా భన సముదాయంలో జిల్లా ఖజానా శాఖ అధికారి రాజేశ్వర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ముఖ్య కార్యదర్శి దూలం శ్రీధర్, ప్రతినిధులు తిరుమలేశం, పద్మ, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాల అదుపులో విద్యార్థినులు కీలక పాత్ర పోషించాలి

• బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య

బెల్లంపల్లి, ఫిబ్రవరి 22 : మహిళలపై జరిగే నేరాల అదుపులో విద్యార్థినులు కీలక పాత్ర పోషించాలని వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవ య్య అన్నారు. గురువారం పట్టణంలోని బెల్లంపల్లిబస్తీ ఇంటిగ్రేటేడ్ వసతిగృహంలో షీటీం, సైబర్ క్రైం పై విద్యార్థినులకు నిర్వహించిన అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌పై అప్రమత్తంగా ఉండాలని , ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎలాంటి వేధింపులెదురైనా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విఠల్, షీటీమ్ ఇన్‌చార్జి బీ తిరుమల, వసతి గృహ వార్డెన్ సరిత, హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, కుమారస్వామి, కానిస్టేబుల్ రాజేశ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

పూలే దంపతుల విగ్రహాలు ధ్వంసం

కోటపల్లి, ఫిబ్రవరి 22: కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన జ్యోతీబా పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను బుధవారం రాత్రి ధ్వంసం చేశారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి, గ్రామానికి చెందిన ఉడుత బాపును అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా, పోలీసులు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి మధూకర్ ఫిర్యాదు మేరకు ఉడత బాపును అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 22: కోటపల్లి మండలంలోని బోరంపల్లిలో మహాత్మా జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ మున్సిపాలిటీలోని ఇటిక్యాల స్టేజీ వద్ద గురువారం సంఘం ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే దంపతుల చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు, వార్డు కౌన్సిలర్ గడికొప్పుల ఉమాదేవి, న్యాయవాది కిరణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ గోల్కొండ సత్తయ్య, మాజీ సర్పంచ్ తొగరు కాంతయ్య, నాయకులు బుద్ధె తిరుపతి, మొగిళి, భీమయ్య, రాజ్‌కుమార్, వెంకటస్వామి, భానేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : పూల మాలలు వేస్తున్న సభ్యులు

ధ్వంసమైన విగ్రహాలు

సింగరేణి

స్కాట్స్‌తో విద్యార్థుల్లో క్రమశిక్షణ

బిడెన్ పావేల్ చిత్ర పటాలకు పూలమాల వేస్తున్న జీఎం, పీఎం

మందమర్రి, ఫిబ్రవరి 22: స్కాట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం వలన విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని సింగరేణి మందమర్రి ఏరియా జీఎం ఏ.మనోహర్ అన్నారు. స్కాట్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బెడెన్ ఓలా బెడెన్ పావెల్ జయంతిని పురస్కరించుకుని సింగరేణి పాఠశాల ఆవరణలో గురువారం స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జీఎం బిడెన్ పావేల్ చిత్ర పటాలకు పూలమాల వేసి సర్వమత సమ్మేళన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా అందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దామనే సందేశాన్ని బిడెన్ పావేల్ ఇచ్చారని అన్నారు. స్కాట్స్ అండ్ గైడ్స్‌తో మంచి క్రమశిక్షణ గల సమాజ నిర్మాణానికి విద్యార్థులు దోహద పడుతారన్నారు. విద్యార్థుల్లో సమయ పాలన, సమయ స్ఫూర్తి అలవడుతుందన్నారు. స్కాట్‌లో శిక్షణ పొందడం వలన ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్ లభిస్తుందని తెలిపారు. స్కాట్స్‌లో చేరిన విద్యార్థులు గవర్నర్, రాష్ట్రపతి అవార్డులను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్, పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్, హెచ్ఎం పురుషోత్తం, స్కాట్స్ మాస్టర్ శక్తికుమార్, గైడ్స్ మాస్టర్ కల్పలత తదితరులున్నారు.

శ్రీరాంపూర్ ఓసీపీ సందర్శన

మొక్కలు నాటుతున్న అధికారులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 22 : శ్రీరాంపూర్ ఓసీపీని గురువారం కేంద్ర ఎన్విరాన్‌మెంట్ అధికారులు సందర్శించారు. ఎన్విరాన్‌మెంట్ అప్రైజల్ కమిటీ(ఈఏసీ) చైర్మెన్ శరద్ సింగ్ నాగీ (రిటైర్డ్ ఐఎఫ్ఎస్), మెంబర్ లలిత్‌కపూర్, చీఫ్ ఇంజినీర్ మహిపాల్ సింగ్, సైంటిస్టు, డైరెక్టర్ (ఎంవోఈఅండ్‌సీసీ) కే తరుణ్, చీఫ్ ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ హరీశ్‌కుమార్‌లు శ్రీరాంపూర్ ఓసీపీని సందర్శించారు. ఏకో పార్కు నిర్మాణాన్ని పరిశీలించి మొక్కలు నాటారు. రామగుండం మేడిపల్లి ఓసీపీలో బ్యాక్ ఫిల్లింగ్ కోసం ప్లెయాష్(బూడిద) నింపేందుకు సింగరేణి యాజమాన్యం ఎన్‌టీపీసీ నుంచి ఇప్పించాలని కోరిన మేరకు అనుమతులివ్వడానికి పరిశీలనకు ఎన్విరాన్మెంట్ అధికారులు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, ఎస్వోటూజీఎం రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో తుంటి ఎముక ఆపరేషన్ సక్సెస్

వృద్ధురాలితో ఏయిమ్స్ వైద్యులు

మంచిర్యాల ఏసీసీ, ఫిబ్రవరి 22: వృద్ధురాలికి నిర్వహించిన తుంటి ఎముక ఆపరేషన్‌ను విజయవంతం చేసినట్లు మంచిర్యాల ఎయిమ్స్ డాక్టర్ యెగ్గెన శ్రీనివాస్ తెలిపారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఏయిమ్స్ దవాఖానలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పాతమంచిర్యాలకు చెందిన తోట సత్తమ్మ (70) తుంటిలో ఎముక విరగడంతో కుటుంబ సభ్యులు దవాఖానకు తీసుకువచ్చారన్నారు. పూర్తి వైద్యపరీక్షలు నిర్వహించి, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ బృందంతో ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజే రోగిని నడిపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృద్ధ